1St Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 14 ఫిబ్రవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Friday 14 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

## పర్యాటకంలో అవకాశాలు

# అపారం

### పర్యాటకాభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయండి



- పెట్టుబడులకు ఇదే సరైన సమయం
- పురాతన కోటలకు సరికొత్త శోభ
- తిరుపతి, విశాఖ, అమరావతి, శ్రీశైలం, రాజమహేంద్రవరంలో టూరిజం హబ్స్ ఏర్పాటు
- సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో పాటు ఉన్నతాధికారులు, అధికారులు హాజరయ్యారు. పర్యాటక రంగ అభివృద్ధికి శాఖ తరపున విస్తృత ప్రచారం కల్పించి రానున్న ఐదేళ్లలో 20 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా, భారీ సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం ఆదాయ వనరే కాదని రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రధాన వేదిక అని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన అన్ని సూచనలను త్వరలోనే ఆచరణలో పెడతామని, సరికొత్త ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన పలు అంశాలను, సూచనలను, నిర్ణయాలను మంత్రి కందుల దుర్గేష్ వివరిస్తూ ఏమన్నారంటే... తిరుపతి, విశాఖ, అమరావతి, శ్రీశైలం, రాజమహేంద్రవరంలో టూరిజం హబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీశైలంను మెగా ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి స్థానికంగా ఉన్న సమూహాలను భాగస్వామ్యులుగా చేసి సమీపంలోని డ్యామ్, అటవీ ప్రాంతం, టైగర్ సఫారి లను కలుపుతూ సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కన్సల్టెంట్ లను నియమించుకోవాలని సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హెూటల్స్, శుభ్రంగా ఉండేలా నిర్వహణ, మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో సైతం ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు నిర్వహించాలని సీఎం తెలిపినట్లు మంత్రి వివరించారు. - మిగతా3లో



## డీజీపీ అపాయింట్‌మెంట్ ఇచ్చారు..

# కానీ వచ్చాక కలవలేదు

- వల్లభనేని వంశీని ఎందుకు అరెస్టు చేశారో అర్థం కావడం లేదు
- వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చామన్న అంబటి
- కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణ
- వంశీని కలిసేందుకు భార్య వచ్చినా ఆంక్షలు పెట్టారని ఆవేదన

**మంగళగిరి**

వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని, ఇది కూటమి ప్రభుత్వం కుట్రపూరిత చర్య అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. అసలు వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో సరైన కారణం చెప్పలేదని, ఓ తప్పుడు కేసు పెట్టి వంశీని ఇరికించే ప్రయ త్నం చేస్తున్నారని అంబటి మండిపడ్డారు. వంశీ అరెస్టుపై డీజీపీని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వచ్చిన అంబటి మీడియాతో మాట్లాడారు. 'వంశీని అ?క్రమంగా అరెస్ట్ చేశారు.. ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదు. తప్పుడు కేసు పెట్టి ఇరికించారు. వంశీ టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి రావడం వల్ల చంద్రబాబు, లోకేష్‌లు కక్ష గట్టారు. ఎన్నోసార్లు అరెస్ట్ చేయాలని ప్రయత్నించినా కోర్టుకు వెళ్లి ప్రొటక్షన్ తెచ్చుకున్నాడు వంశీ. ఇది తప్పుడు కేసు అని అందరికీ తెలుసు - మిగతా3లో

# రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ

- 1.40 లక్షల కోళ్లు కాల్చేసేందుకు చర్యలు
- ఎలాంటి ఆందోళన వద్దు
- రేపు రాష్ట్రానికి రానున్న కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు.. భయపడాల్సిన పనిలేదు
- ఏపీలో అంతకంతకూ విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ వైరస్
- ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతి
- ఏపీలో భారీగా పడిపోయిన చికెన్ ధరలు




**అమరావతి**

ఏపీలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో దీని తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వైరస్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతిచెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం, అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ఏపీలో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. అటు కస్టమర్లు రాకపోవడంతో చికెన్ సెంటర్లు బోసి పోతున్నాయి. ఈ క్రమంలో తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదని ఆయన స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా, కొన్ని పత్రికలు భయాందోళనలు సృష్టిస్తున్నాయని, అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రం, శాస్త్రవేత్తలతో చర్చించామని చెప్పిన మంత్రి.. కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటర్ వరకే ఇది పరిమితం అవుతుందని - మిగతా3లో

## వల్లభనేని వంశీకి

# బిగుస్తున్న ఉచ్చు

- వల్లభనేని వంశీ అరెస్ట్ కేసులో కొత్త ట్విస్ట్ చోటు
- టీడీపీ కార్యాలయం ధ్వంసం కేసులో ఫిర్యాదు విత్ డ్రా చేసుకున్న సత్యవర్ధన్‌ను వైజాగ్‌లో పోలీసులు పట్టుకున్నారు
- ఇటీవల ఇదే సత్య వర్ధన్ ఫిర్యాదు విత్ డ్రా చేసుకోవడం వెనుక ఎవరున్నారనే అంశంపై పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.



**అమరావతి**

మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ అరెస్ట్ కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. గన్నవరం టీడీపీ కార్యాలయం ధ్వంసం కేసులో ఫిర్యాదు విత్ డ్రా చేసుకున్న సత్యవర్ధన్‌ను వైజాగ్‌లో పోలీసులు పట్టుకున్నారు. అనంతరం అతడిని కొద్దిసేపటి క్రితం విజయవాడకు తీసుకు వచ్చారు. అనంతరం రహస్య ప్రదేశంలో సత్యవర్ధన్‌ను పోలీసులు విచారిస్తున్నారు. అందులోభాగంగా అతడి స్టేట్‌మెంట్‌ను ప్రత్యేక పోలీస్ బృందం రికార్డు చేస్తోంది. ఈ స్టేట్‌మెంట్‌ను సైతం వంశీ రిమాండ్ రిపోర్ట్‌కు పోలీసులు జత చేయనున్నారు. అలాగే ఇటీవల ఇదే సత్య వర్ధన్ ఫిర్యాదు విత్ డ్రా - మిగతా3లో



## సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం

- తగిన శాస్తి చేసిన భారత్..
- ఎల్ ఓసి వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణ ఉల్లంఘన
- రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. అందుకు ధీటుగా బదులిచ్చిన భారత బలగాలు
- మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో కాల్పులు ఆపిన దాయాది సైన్యం

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ
- ఇటీవల సీఎం పదవికి బీరెన్‌సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
- మణిపూర్ అల్లర్లు రెండు జాతుల మధ్య రేగిన వైరం..
- యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం



# డీజీపీ అపాయింట్‌మెంట్ ఇచ్చారు.. కానీ వచ్చాక కలవలేదు'

-మొదటిపేజీ తరువాయి

కనీసం వంశీని భార్య కలవడానికి కూడా ఎన్నో ఆంక్షలు పెట్టారు పోలీసులు. తమ పార్టీ నేత వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదని, దీనిపై దిగ్భ్రాంతికి గురయ్యామని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వల్లభనేని వంశీ ఒకటి రెండు కేసుల్లో ముద్దాయిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో కూడా ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. ఆ కేసులో ఆయన కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం లేదని భావించామని ఆయన పేర్కొన్నారు.

వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడారు. వంశీని ఎందుకు అరెస్టు చేశారో సరైన కారణం చెప్పలేదని అన్నారు. కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తప్పుడు కేసు పెట్టి ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వంశీ టీడీపీ నుండి



వైసీపీలోకి రావడంతో చంద్రబాబు, లోకేశ్ కక్ష కట్టారని ఆరోపించారు. ఇది తప్పుడు కేసు అని అందరికీ అర్థమవుతోందని అన్నారు.

వంశీని కలిసేందుకు ఆయన భార్య వచ్చినా అనేక ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. దీనిపై డీజీపీకి వినతిపత్రం ఇచ్చేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నామని, కానీ తాము వచ్చాక ఆయన కార్యాలయం నుండి వెళ్లిపోయారని అన్నారు. తమ వినతి పత్రాన్ని ఎవరూ తీసుకోలేదని ఆరోపించారు. వినతి పత్రం తీసుకోకపోవడమేమిటో అర్థం కావడం లేదని వాపోయారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందని ఆయన అన్నారు. తమ వినతి పత్రాన్ని తీసుకోవడానికి ఎవరైనా వస్తారా? లేక తామే మళ్లీ వచ్చి కలవాలా? అనే విషయం తెలియాల్సి ఉందని అన్నారు.

దీనిపై డీజీపీకి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి అపాయింట్‌మెంట్ తీసుకున్నాం. డీజీపీ ఆఫీస్ కు అపాయింట్ మెంట్ ఇస్తే వచ్చాం.. అయినా వారిని కలవలేదు. రిప్రజెంటేషన్‌ఇవ్వడానికి గురువారం సాయంత్రం 4.35కి అపాయింట్ మెంట్ ఇచ్చారు. మేము 4.30కే డీజీపీ ఆఫీస్ కి వచ్చాం. అప్పుడు డీజీపీ ఉన్నారు.. కానీ కాసేపటికి వెళ్లిపోయారని చెప్పారు. మరి మా రిప్రంజటేషన్ ఎవ్వరూ తీసుకోలేదు. ఇదేంటో అర్థం కావడం లేదు. శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉంది. మేము ఇచ్చే రిప్రజెంటేషన్ తీసుకోవడానికి డీజీపీ ఎవరినైనా పంపిస్తారా? లేక మేమే మళ్లీ వచ్చి కలవాలా? అని అంబటి మీడియా ముఖంగా ప్రశ్నించారు.

# రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ

-మొదటిపేజీ తరువాయి

చెప్పినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని ఆయన తెలిపారు.

బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రుడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు, కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫౌల్ట్రీల్లో ఈ వ్యాది




సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేం దుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నా మని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని మరియు ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటు వంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు.

ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గ్రడ్లను నాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...

**గుంటూరు :** మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్కలకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది.30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి మున్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

## పర్యాటకంలో అవకాశాలు అపారం

-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో జాతీయ, అంతర్జాతీయ ట్రేడ్ ఫేర్ లలో పాల్గొనాలని సూచించారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. టూరిజం అంటే ఈవెంట్స్, టాలెంట్స్, హోటల్స్, ట్రావెల్ అండ్ టూరిస్ట్ ఆపరేటర్స్, స్కిల్ ఇన్ స్టిట్యూషన్స్ అని సీఎం అభివర్ణించినట్లు మంత్రి తెలిపారు. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం ఆదేశించారన్నారు. అన్ని వయస్కుల వారు ఆహ్లాదంగా గడిపేలా, పర్యాటక అనుభూతి పొందేలా ఆకర్షించాలన్నారు. గండికోట, ఒంటిమిట్ట, సోమశిల డ్యామ్, తాళ్లపాక అన్నమాచార్యుని స్వస్థలం వంటి ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ లుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి ఈ ఏడాది చివరి నాటికి హోటళ్లలో 20వేల రూమ్స్ అందుబాటులోకి తేవాలన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో 50 వేల రూమ్స్ అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సరైన సమయ ప్రణాళికతో ముందుకెళ్లి పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపీటీడీసీ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ, ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా, టూరిజం శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ కమిషనర్ జి. వాణిమోహన్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీలు పద్మావతి, శేషగిరి, ఏపీ టూరిజం అథారిటీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీకి బిగుస్తున్న ఉచ్చు

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవడం వెనుక ఎవరున్నారనే అంశంపై పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. అ విషయాలు సైతం బయటకు వస్తే.. ఆ తర్వాత వల్లభనేని వంశీతోపాటు పలువురికి ఉచ్చు మరింత బిగుస్తుందనే చర్చ సైతం సాగుతోంది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు గురువారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీతోపాటు మరో 87 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అయితే రెండ్రోజుల క్రితం హఠాత్తుగా సత్యవర్ధన్ కేసును వెనక్కి తీసుకున్నారు.

అయితే వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరింపులు దిగారని టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. అందుకే అతను కేసు వెనక్కి తీసుకున్నారని పోలీసులకు చెప్పారు. ఈ మేరకు సత్యవర్ధన్‌ను పోలీసులు విచారించగా వాస్తమని తేలింది. దీంతో హైదరాబాద్‌లో ఉన్న వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తీసుకు వచ్చారు. ఇక అతడిపై మరో రెండు కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. 2019 ఎన్నికల సమయంలో.. గన్నవరం నియోజకవర్గంలో నకిలీ పట్టాల పంపిణీతోపాటు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మట్టి కుంభకోణంపైనా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయా కేసులు సైతం అతడిపై నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది.

మరోవైపు.. నకిలీ పట్టాల కేసులో వల్లభనేని వంశీ పాత్ర లేదంటూ గతంలో పోలీసులు తేల్చారు. కానీ ఈ కేసులో విషయంలో అప్పట్లో విచారణ సరిగ్గా జరగలేదంటూ ప్రస్తుతం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఈ కేసులను రీ ఓపెన్ చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఆయా కేసులు పునః విచారణకు వచ్చే అవకాశం ఉంది.

**వైసీపీ నేతలకు భారీ షాక్.. ఆ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ రద్దు..**

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు లో నిందితులకు విజయవాడ కోర్టు షాక్ ఇచ్చింది. 31 మంది నిందితులు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. నిన్న (బుధవారం) కేసుకు సంబంధించిన వాదోపవాదనలు ముగిశాయి. ఈ మేరకు నేడు(గురువారం) వారి బెయిల్ పిటిషన్ కొట్టివేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఇదే కేసులో రిమాండ్ ఖైదీలుగా జైలులో ఉన్న ఐదుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు విచారణ జరుగుతుండగానే కోర్టుకు వచ్చిన ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కేసును విత్ డ్రా చేసుకున్నారు. కేసు విత్ డ్రా చేసుకోవాలని వైసీపీ నేతలు కిడ్నాప్ చేసి బెదిరింపులకు దిగడంతో బాధితుడు ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. కాగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కిడ్నాప్ ఘటనపై విజయవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని గురువారం ఉదయం హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. కాగా, కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నేత వంశీని పోలీసులు సుదీర్ఘంగా విచారిస్తున్నారు. వంశీ భార్య జైలు బయటే ఆయన కోసం ఎదురుచూస్తున్నారు.

## టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

## చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం


# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుతాం



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 13)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 15వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలైనా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం, రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీరు ప్రవహించే జీకేఎన్ కాలువ వెడల్పు, గుడ్లూరు మండలం చిన లాటిరిపు గ్రామంలో హార్టికల్చర్ కాలేజీ నిర్మాణము, కందుకూరు (తరువాయి 4లో...)

# చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో పాల్గొన్న జిల్లా ఎస్పీ దామోదర్

### ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి నందు గల జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సందర్శించి అక్కడ చేస్తున్న ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చేయాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ వైపే బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీఎస్పీలు లక్ష్మి నారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, కె శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





### ఇకపై పర్యాటక శాఖ ద్వారా

# తిరుమల శ్రీ వారి దర్శన భాగ్యం

### తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలు పునరుద్ధరణ

### తన వినతిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు

### ఏపి టూరిజం బోర్డు చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 12)**

ఆంధ్రప్రదేశ్ వెలగపూడి సచివాలయంలో గురువారం పర్యాటక శాఖ సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పర్యాటకశాఖ బోర్డు ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సమీక్ష అనంతరం మీడియాకు వివరించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగిందన్నారు. గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చిందన్నారు. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ పరిస్థితిని సమీక్షించిన తాను ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయం పై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయి ంచారని చెప్పారు. ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన, భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన, పారదర్శక నిర్వహణ విధానాల అమలు, ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక (తరువాయి 4లో...)





# బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్




**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 12)**

రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. బడ్జెట్

# ఫైరింగ్ రేంజ్‌లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు ఎస్పీ ప్రశంసలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)**

చీమకుర్తి ఫైరింగ్ రేంజ్‌లో గురువారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆధ్వర్యంలో స్వయంగా నిర్వహించారు. ఈ సెషన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పోలీసు అధికారులను (తరువాయి 4లో...)




# సాదాసీదాగా భవ్యనందిని రెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు కందుల నారాయణరెడ్డి, వసంత లక్ష్మి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 12)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుల వసంత లక్ష్మి కుమార్తె భవ్యనందిని రెడ్డి జన్మదిన వేడుకలు జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సాదాసీదాగా తల్లితండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను భవ్యనందిని రెడ్డి కట్ చేసి తన తల్లిదండ్రులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుల వసంతలక్ష్మి, అన్నయ్య కందుల రోహిత్‌రెడ్డిలకు తినిపించింది. అనంతరం జవహర్‌నగర్ కాలనీలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు, పాఠశాల ఉపాధ్యాయినులు, సిబ్బంది, చిన్నారులు భవ్యనందిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ అనంతరం చిన్నారులకు కేక్ అందజేసి చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హర్షితరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.










# చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో పాల్గొన్న జిల్లా ఎస్పీ దామోదర్


రవాణా సదుపాయాల కల్పన వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారన్నారు. భక్తుల సౌకర్యం, పర్యాటక శాఖ అభివృద్ధి రెండింటినీ సమానంగా పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలోనే ఈ సేవలు భక్తులకు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.



# యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను సన్మానించిన వైసీపీ నాయకులు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 13)

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను గురువారం పలువురు వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రకాశం జిల్లా వైసీపీ వైస్ ప్రెసిడెంట్ ఒంగోలు మూర్తిరెడ్డి, వైసీపీ జిల్లా జనరల్ సెక్రటరి కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసీపీ జిల్లా సెక్రటరీ ఆర్గనైజేషన్ కొర్లకుంట జానకి రఘు, వైసీపీ జిల్లా సెక్రటరీ ఆక్టివిటి సభ్యులు సింగా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

పట్టణానికి నార్త్ బైపాస్ మంజూరు, పురపాలక సంఘంలో మౌలిక వసతుల కల్పనపై , నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులపై ముఖ్యమంత్రి వినతిపత్రం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మొదటిగా ముఖ్యమంత్రి టిఆర్ఆర్ కళాశాలలోని హెలిప్యాడ్ ప్రాంతం వద్ద దిగి కోవూరు రోడ్డు మీదగా దూబగుంట ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం దూబగుంట గ్రామంలో గ్రామస్తులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొంటారు. కందుకూరు పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు జరుగు బహిరంగ సభలో పాల్గొంటారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కూటమి నేతలు పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర పాల్గొన్నారు.

# ఫైరింగ్ రేంజ్‌లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు ఎస్పీ ప్రశంసలు




జిల్లా ఎస్పీ తన క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సెషన్‌లో మొదటి బహుమతి ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ద్వితీయ బహుమతి దర్శి ఎస్ఐ మురళి, తృతీయ బహుమతి పామూరు సీఐ భీమా నాయక్‌లు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా స్టేషన్, సర్కిల్ కార్యాలయ సిబ్బంది వారిని ప్రత్యేకంగా అభినందించారు.




# బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు ప్రాధాన్యత ఇవ్వాలి



కేటాయింపులకు సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో గురువారం సచివాలయంలో మంత్రి గొట్టిపాటి సమావేశం అయ్యారు. ఈ క్రమంలో అత్యంత కీలకమైన విద్యుత్ శాఖకు కేటాయింపుల పరంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యుత్ శాఖ అనుబంధ విభాగాలకు సంబంధించిన కేటాయింపుల ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. మేనిఫెస్టో హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కేటాయింపులు జరగాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, ఆర్థిక శాఖకు సంబంధించిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఇకపై పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీ వారి దర్శన భాగ్యం

రవాణా సదుపాయాల కల్పన వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారన్నారు. భక్తుల సౌకర్యం, పర్యాటక శాఖ అభివృద్ధి రెండింటినీ సమానంగా పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలోనే ఈ సేవలు భక్తులకు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.

# మండల యువ కెరటం డాక్టర్ ఓ శ్రీకాంత్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 13)

నేల సంతానోత్పత్తి, విశ్లేషణాత్మక రసాయన శాస్త్రం మీద పీహెచ్‌డి డాక్టరేట్ పొందిన మట్టిలో మాణిక్యం ఉలవపాడు మండల యువ కెరటం డాక్టర్ ఓ శ్రీకాంత్ యాదవ్. చదువుకుంటే ఎంతదూరం అయినా పోవచ్చు అని తాత చెప్పేవారు. మారుమూల పల్లెటూరుకు చెందిన శ్రీకాంత్ ప్రాథమిక




విద్య సెయింట్ జోసెఫ్ ఉలవపాడు హైస్కూల్ విద్యాభ్యాసం ప్రారంభించాడు. కళాశాల విద్యను గుంటూరు, అగ్రికల్చర్ డిగ్రీ అన్నామలై యూనివర్సిటీ తమిళనాడు, ఎంఎస్సీ (ఏజీ) సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఇంపాల్ (మేఘాలయ) నందు పరిశోధన ద్వారా ఐఎన్ఎం యొక్క ఒక అంశంగా బిచార్, ఆమ్ల మట్టిలో టమోటా (సోలనం లైకోపెర్సికము, ఎల్‌టీఎఫ్‌ఈ) ఉత్పాదకతలో దాని ప్రాముఖ్యత, నేల సంతానోత్పత్తి, విశ్లేషణాత్మక రసాయన శాస్త్రం ఎంచుకుని మధ్య, దక్షిణ భారత దేశంలోని ఎల్‌టీఎఫ్‌ఈ కింద పోటాషియం డైనమిక్స్, వివిధ పంట వ్యవస్థల కార్బన్ సీక్వెస్టెషన్ సంభావ్యత మీద పరిశోధన జరిపి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, క్రిషి విద్యాపీట్ అకోరా నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందాడు. కొల్లూరుపాడు కు చెందిన ఓగుబోయిన యానాది-మస్తానమ్మల కుమారుడే డాక్టర్ ఓ శ్రీకాంత్ యాదవ్.

# నరసం 7వ రాష్ట్ర సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)

నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) 7వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర సదస్సు కర్నూలు లోని నరసం ఆధ్వర్యంలో కర్నూలులో ఈ నెల 16 వ తేదీ ఆదివారం జరుగుతుందని నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కర్నూలు లోని టి.జి.వి.కళాక్షేత్రంలో భారీస్థాయిలో నరసం రాష్ట్ర సహాయ కార్యదర్శి.. డాక్టర్ దండే బోయిన పార్వతి, స్థానిక కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు ఆమె తెలిపారు. నరసం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి సభాధ్యక్షులుగా జరగబోయే ఈ సభను పూర్వ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి జి వెంకటేష్ ప్రారంభిస్తారని, ముఖ్య అతిథులుగా తాను, నరసం రాష్ట్ర అధ్యక్షురాలు కళావతి చిన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ జి.వి.పూర్ణచంద్, తుర్లపాటి రాజేశ్వరి, గౌరు చరితారెడ్డి, కె చంద్రశేఖర్, కల్కూర, డాక్టర్ హరికిషన్, డాక్టర్ నూనె అంకమ్మరావు, జేఎస్ఆర్‌కె శర్మ, తదితరులు పాల్గొంటారు. పుస్తకావిష్కరణలు, కవయిత్రుల సమ్మేళనాలు ఉంటాయి. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న న ర సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దండెబోయిన పార్వతి, ఆమె బృందానికి తేళ్ళ అరుణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

రూ.60 లక్షలతో రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గురువారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పెనుబర్తి గ్రామం, 30వ డివిజన్ లలో 60లక్షల రూపాయల వ్యయంతో సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పెనుబర్తి గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటితో పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పెనుబర్తి గ్రామంలో ఇంకా సమస్యలను గుర్తించి మరింత అభివృద్ధికి కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నగర కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పై తనకు ప్రత్యేక అభిమానం. ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చిన డివిజన్‌లలో 30వ డివిజన్ కూడా ఒకటి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 30వ డివిజన్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7నెలలో 5కోట్ల34లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఎంత పెద్ద కాంట్రాక్టర్ అయినా నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలి. నాణ్యత ప్రమాణాలు లేకుండా పనులు చేస్తున్న వారి పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోండని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా, అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీ పడకుండా నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలిపారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ , జనసేన పార్టీ నాయకలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఆకుపాటి, గొర్రెపాటి ఇరువురు భేటీ

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 13)

పామూరు పట్టణంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్‌ను పామూరు ఆకుపాటి కార్యాలయంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీను ఇరువురు భేటీ అయ్యారు. పామూరులో వివాహ శుభకార్యములకు వచ్చిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్ర బృందంతో కలిసి గొర్రెపాటి శ్రీనును మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య

## వ్యవసాయ సేవలను సులభతరం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 13)

మండలంలోని రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి, కే బుజ్జిబాయి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలు వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పధకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.



**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు :** రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును. పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలలో నేరుగా లబ్ధి పొందే అవకాశం కలుగుతుంది.అంతేగాక సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

**నమోదు విధానం :** రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విన్నవించారు. ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరములు (పట్టాదారు పాస్ బుక్), పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించాలన్నారు.

## ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడపాలి





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 13)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల ప్రకారం కనిగిరి ఎస్డిపిఓ సూచనలు మేరకు గురువారం కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి మండల పోలీస్ సిబ్బందితో మండలంలో ఉన్న ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్స్‌ను అంటించారు. ఈ విధంగా చేయడం వల్ల ట్రాక్టర్ వెనక వచ్చే వాహనాలు యాక్సిడెంట్ నుంచి రక్షించుకోవచ్చున్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడిపి యాక్సిడెంట్ లు జరగకుండా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉన్న మండలాల్లోనీ ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా వారి వాహనాలకు వెనుక వైపున రేడియం స్టిక్కర్లను అంటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలో నిరంతరాయంగా జరుగుతుందని కొండపి సీ.ఐ జి.సోమశేఖర్ తెలిపారు.

## ఉపాధిలో శ్రమశక్తి సంఘాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

ఉపాధి హామీ పథకంలో శ్రమశక్తి సంఘాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. వాస్తవంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో 50 కుటుంబాలకు సంబంధించిన జాబ్ కార్డులకు ఒక మేట్ ఉండేవారు. ప్రస్తుతం శ్రమశక్తి సంఘాల ఏర్పాటు సగటున 20 జాబ్ కార్డు లోని 40 మందికి ఒక మీటింగ్ నుంచి పనులను పర్యవేక్షించునున్నారు. ఈ వ్యవస్థలో ప్రతిమేటుకు ప్రోత్సాహం అందించనున్నారు క్షేత్ర సహాయకుడు శ్రమశక్తి సంఘాల్లోని వేతనదారులకు ఈ మధ్య రీ అను సంధాన కర్తగా శ్రమ మిత్రులు వ్యవహరిస్తారు. ఈ క్రమంలో మళ్లీ మేట్‌ల సంఖ్య పెరగనుంది. ఏపీడి పర్యవేక్షణలో నూతన విధానం అమలు కానుంది. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల 8 0 వేల 110 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉండగా మూడు లక్షల పైగా వేతన దారులు ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శయాలతో శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ సంఘాలతో ఉపాధి పనులపై పర్యవేక్షణ పెరగనుంది. సమయ పాలనతో పాటు వేతనదారులకు గిట్టుబాటు వేతనం లభించడానికి అవకాశం ఉంటుందని నెల్లూరు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో తెలిపారు.

## 21 నుంచి ప్రారంభమవుతున్న శ్రీకాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

విభజన ఆంధ్రప్రదేశ్లో ప్రముఖ దేవస్థానమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలుఈ నెల 21 నుండి ప్రారంభం కానున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ బాపిరెడ్డి. ఈ బ్రహ్మోత్సవాలకు విభజన ఆంధ్రప్రదేశ్‌ను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రతి ఒక్క భక్తుడు పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.

## ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ డైరీ ఆవిష్కరించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 13)

షెడ్యూల్ కులాల కుల పరిరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ డైరీ ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ ముఖ్యతిథిగా హాజరై ఆంధ్రప్రదేశ్ ఎస్ సి రేట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షుడు దళిత రత్న కాటమాల చెన్నకేశవరావును బెస్ట్ సోషలిస్ట్‌గా గుర్తించి సన్మానించారు.



## కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలి

### స్మృతివనం ఏర్పాటు చేయాలి

### దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)

కర్నూలు జిల్లాకు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, సంజీవయ్య స్మృతివనం పనులు ప్రారంభించాలన్నారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో 1821 ఫిబ్రవరి 14న సంజీవయ్య జన్మించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పటివరకు పనిచేసిన ముఖ్యమంత్రి ఉన్నతమైన చదువు చదువుకున్నది, ప్రజల సంక్షేమం కోసం పథకాలను సామాజిక దృక్పథంతో ప్రవేశపెట్టింది, ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను పెంచింది దామోదరం సంజీవయ్య అన్నారు. మాల కులస్తుడు కావడం వల్లే సంజీవయ్య ఉన్నత చదువులు, ఉన్నత పాలన, సంజీవ ప్రభుత్వం చేపట్టిన పనుల గురించి ప్రచారం లేకుండా పోయిందన్నారు. అతిపెద్ద వయసులో ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులుగా పనిచేసిన ఘనత దక్కించుకున్న దామోదరం సంజీవయ్య గుర్తింపు కోసం దళితులు ఆందోళన చేయబట్టే, దళితులు సంజీవయ్య జయంతి వర్ధంతి చేయబట్టే రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 14న అధికారికంగా సంజీవయ్య జయంతి చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య అనేక విప్లవాత్మక విధాన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. భూసంస్కరణలు అమలుచేసి, 6 లక్షల ఎకరాల బంజరు భూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచిపెట్టారన్నారు. కేవలం 3 ఏళ్ళు 1962 మార్చి 29 వరకు ఆయన పాలన కొనసాగిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కోసం శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు, కర్నూలు జిల్లాలో రాజులదిన్నె ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేశారన్నారు. రిజర్వేషన్ల శాతాన్ని ఎస్సీ, ఎస్టీలకు 14 నుంచి 17 కి బలహీన వర్గాలకు 24 నుంచి 38 శాతానికి పెంచారన్నారు వృద్ధాప్య పింఛన్లు, కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టారన్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ భూగర్భ గనులను నెలకొల్పారాన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చే కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. దళిత విద్యార్థులను ఉపకార వేతనాలను నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారన్నారు. నేటి పాలకులు సంజీవయ్య ప్రారంభించిన పథకాలను ఆపివేస్తూ కొనసాగిస్తూ ఉన్నారే తప్ప కొత్త పథకాలు ఏవి అమలు చేయడం లేదన్నారు. కేవలం మాల కులంలో పుట్టినందువల్లే ఉన్నత విద్యావంతుడైన దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా చేసిన సేవలకు ప్రస్తుత ప్రభుత్వాలు ప్రచారం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జల్ జీవన్ మిషన్ అమలు

### తిరుపతి జిల్లాలో తాగునీటి సరఫరా పై తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఫిబ్రవరి 13)

లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర జల శక్తి శాఖా సహాయ మంత్రి వి.సోమన్న సమాధానం ఇచ్చారు. తిరుపతి జిల్లాలో జల్ జీవన్ మిషన్ అమలుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్‌లను అందించడమే లక్ష్యంగా 2019 ఆగస్టులో ఈ పథకం ప్రారంబించారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభ సమయానికి తిరుపతి జిల్లాలో కేవలం 2.40 లక్షల గ్రామీణ ఇళ్లకు 57.58%త్రాగు నీటి కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. అయితే, గత అయిదేళ్లలో 1.76 లక్షల కొత్త కనెక్షన్లు అందించారని, ప్రస్తుతం 4.16 లక్షల ఇళ్లకు 99.82% తాగునీటి కనెక్షన్లు అందించబడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాల వారీగా చూసినట్లయితే 1.19 లక్షల ఎస్సీ, 26 వేల ఎస్టీ కుటుంబాలకి త్రాగునీటి కనెక్షన్లు ఇప్పటి వరకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఓబిసిలకి సంబందించిన సమాచారం అందుబాటులో లేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో కనెక్షన్ల కవరేజ్ గరించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం తిరుపతి జిల్లాలో మొత్తం 4,018 హ్యాబిటేషన్లు ఉండగా వాటిలో 487 ఎస్టీ, 1,331 ఎస్సీ హ్యాబిటేషన్లగా గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో 9న నాటికి 485 'ఎస్టీ, 1,328 ఎస్సీ హ్యాబిటేషన్లు పూర్తి స్థాయిలో కనెక్షన్లు అందించాయబడ్డాయని తెలిపారు. అలాగే తాగునీటి నిర్వహణలో గ్రామస్థాయి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీల ఏర్పాటు ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. తిరుపతి జిల్లాలోని 908 గ్రామాలలో 901 గ్రామాలకు గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీ ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. ఇందులో 50% కమిటీ సభ్యులు మహిళలు కావడం గమనార్హమని అన్నారు. ఈ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాధాన్యం కల్పించామనీ తెలిపారు. ఈ పథకం ప్రారంబించే సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో 30.74 లక్షల 32.18% గ్రామీణ ఇళ్లకు మాత్రమే తాగునీటి కనెక్షన్లు అందుబాటులో ఉండగా, 2025 ఫిబ్రవరి 9 నాటికి ఈ సంఖ్య 70.46 లక్షల 73.76%కు చేరిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ ఇంటికి 55 లీటర్ల తాగునీరు రోజుకు అందించే లక్ష్యం కోసం జల్ జీవన్ మిషన్ వేగంగా పురోగమిస్తోందని ఈ లక్ష్య సాధన కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాంకేతిక సహాయం అందిస్తూనే ఉందని తెలిపారు.




## ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద ఎంపికైన రాజోలపాడు గ్రామ పంచాయతీ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 13)

మండలంలోని రాజోలపాడు గ్రామపంచాయతీని గురువారం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద ఎంపిక కాబడిన రాజోలపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ మార్తాల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బేస్ లైన్ సర్వే గురించి అభివృద్ధి పనుల గురించి ఎస్సీ కాలనీ చర్చి ప్రాంగణము లో కన్వర్జేషన్ సమావేశం నిర్వహింపబడ్డారు. అనంతరం ఎంపీడీవో డాక్టర్ సుజాత మాట్లాడుతు పొన్నలూరు మండలంలో రాజోలుపాడు, పెద్దవెంకన్నపాలెం గ్రామపంచాయతీలు పీఎంఏజీవై క్రింద ఎంపికకాబడ్డాయన్నారు. కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీ ల ప్రజలు వుండాలని పెట్టారని చెప్పడం జరిగింది. ఈ రోజు రాజోలుపాడులో గ్రామసభ నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. పీఎంఏజీవై పథకానికి సంబంధించి సవివరముగా చర్చించడం జరిగింది. 10 డొమైన్స్లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించడం జరిగింది.

10 డొమైన్స్‌కి సంబంధించి కాంపొండెంట్‌లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ , హౌసింగ్, ఎలక్ట్రిసిటీ , అంతర్గత రోడ్లు , సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్ ,డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్, స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి వివరిస్తూ ప్రస్తుత మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం లో అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని సవివరముగా వివరించడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి పీఎంఏజీవై పథకం లో 20 లక్షలకి సంభందించి విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్‌లో అంగనవాడి బాత్రూంలకి, అంతర్గత రోడ్లకి , సిసి డ్రైన్లకి , సామాజిక భవనాలు, త్రాగు నీరు కి, డిజిటలైజేషన్ కి తధితర పనులు కి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని వెంటనే త్వరిత గతిన లైన్ అంచనా వేసుకొని పీఎంఏజీవై వెబ్సైట్లో పొందుపరచాలని పంచాయితీ కార్యదర్శులకు చూచించడమైనది. త్వరితగతిన అందుబాటులో ఉన్న 20 లక్షలు మేరకు పనులు గుర్తు కోవాలని చెప్పటం జరిగింది. అనంతరం గ్రామములో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి ఘక్రవర్తి , యఱ్రా రెడ్డి , పిల్లి రమణా రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ , సుబ్రహ్మణ్యం , సచివాలం సిబ్బంది, ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట ప్రణాళికతో పాత పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

## దొంగతనాల కట్టడితో పాటు చోరీ సొత్తు రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించాలి
## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
## ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాల అడ్డుకట్ట వెయ్యాలి
## సైబర్ నేరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి
## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**





జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో గురువారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖ్యంగా పాత పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్ మరియు ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను సీసీటీఎన్ఎస్‌లో పొందుపర్చాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీలు చేసి కట్టడి చేయాలని, నేర నియంత్రణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎంవి చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించాలని, బహిరంగ, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని, న్యూసెన్స్, పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌బీడబ్ల్యూ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్ లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి గౌరవ కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన ఎన్‌బీడబ్ల్యూఎస్‌లో ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో జాబితా రూపొందించి ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామసందర్శన చేసి చెడు నడతకలిగిన వ్యక్తుల యొక్క స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో ఎంట్రీ , ఎగ్జిట్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. చీమకుర్తి ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, దర్శి ఎస్ఐ మురళి, పామూరు సీఐ భీమా నాయక్‌లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బీ సీఐ దేవ ప్రభాకర్, సీఐలు, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలి

## 17న ఉలవపాడు ప్రాజెక్టు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 13)**

ఏపీ అంగన్వాడి వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలపై అన్ని ప్రాజెక్టు కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు, సిఐటియు జిల్లా నాయకులు, జి.వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, అంగన్వాడి నాయకులు, సిహెచ్ ఇందిరా దేవి, లతా రెడ్డి నాయకత్వంలో, 17వ తేదీ ధర్నా నోటీసు సిడిపిఓ అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్న అంశాలను నాయకులు మీడియా వారికి తెలియజేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపజేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ జీవో విడుదల చేయాలని, అన్ని యాప్ లను కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, గత ప్రభుత్వం హౌస్ ఓల్డ్ సర్వేలోఅంగన్వాడీ ఆయా లను ప్రభుత్వ ఉద్యోగులుగా తప్పుగా నమోదు చేసి, గౌరవ వేతనం 12వేలు రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగులుగా అని నమోదు చేసినందున, ఆయాలు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి ఎస్సీ ఎస్టీలకు కరెంట్ బిల్లులు వస్తున్నాయని, ఉచిత గ్యాస్ అందడం లేదని,వారి పిల్లలకు తల్లికి వందనం రావడం లేదని,దీనిని హౌస్ వోల్డ్ నుండి తొలగించి అంగన్వాడీ ఆయాలకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం గ్రాట్యూటి చేయాలని, మట్టి ఖర్చులకు 15 వేలకు బదులుగా, 20వేలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. 17వ తేదీన ఉలవపాడు లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు సిహెచ్ ఇందిరా దేవి, వాకా లతారెడ్డి కోరారు.



సిడిపిఓ అరుణకి వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

# కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 19న కలెక్టరేట్ వద్ద నిరసన

## జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన వామపక్ష పార్టీల నాయకులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ఈ నెల 19వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహించి నిరసన కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం దుర్మార్గమన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యను బడ్జెట్ పూర్తిగా విస్మరించిందన్నారు. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయింది అన్నారు. అవసరం ఉన్నప్పటికీ ఉపాధి హామీ పథకానికి అదనంగా నిధులు కేటాయించలేదన్నారు. ధరల పెరుగుదల, జీఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించడానికి ఆపాలని, భీమా రంగంలో 100% ఎఫ్డిఐ లను ఉపసంహరించుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులను 50 శాతం పెంచాలని, పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలని, వృద్ధాప్య పెన్షన్లు, ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రము కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యంగా కేటాయింపులను జిడిపిలో మూడు శాతానికి పెంచాలని, విద్యారంగానికి జీడీపీలో ఆరు శాతంనికి కేటాయింపులు పెంచాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ రంగాలకు, మహిళా, శశి సంక్షేమానికి కేటాయింపులను గణనీయంగా పెంచాలని, వీటిల్లో ఐసిడిఎస్ కు కూడా కేటాయింపులు పెరగాలని, అలాగే స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటర్ పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు నిధుల బదిలీలు పెంచాలని, అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా నిధులు గణనీయంగా పెంచాలని, రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్ లను, సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రజా వ్యతిరేక బడ్జెట్లో నిరసిస్తూ ఈనెల 19న కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావ్, సయ్యద్ యాసిన్, కే వీరారెడ్డి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎంపి మాగుంట మాట మంతి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న తరువాత మొదటిసారి ముఖ్య నాయకులు, అభిమానులతో ఒంగోలు లోని మాగుంట కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడినారు. యం. పి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని , త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ఒంగోలుకు రావాలని నాయకులు ,అభిమానులు కోరారు. ఎంపీతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడాలి అనుకునే వాళ్ళు మాగుంట కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి మృతి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 13)**




మండల కేంద్రమైన ఉలవపాడు పాత రైల్వే రోడ్డు లో గురువారం రోజున ఉలవపాడు గ్రామ నివాసి అయిన దొడ్డాక శివకృష్ణ, తండ్రి అయ్యన్న, వయసు 37 సంవత్సరాలు, కులం యాదవ అను వ్యవసాయ పనులు చేసుకునే అతను తన ఇంటి అవసరాల నిమిత్తం బయట వారి వద్ద అప్పులు చేసి ఆ అప్పుల బాధ భరించలేక తన ఇంట్లోనే బెడ్రూంలో ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని మరణించడం జరిగినది. అంతటా శివకృష్ణ భార్య అయిన లక్ష్మీప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలవపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి యానాది కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డాక్టర్ మొర్రి పిచ్చయ్యను సన్మానించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి

**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, ఫిబ్రవరి 13)**

మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా రాచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్రాంరెడ్డి గురువారం యడవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మొర్రి పిచ్చయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించడమే గాక, తన సొంత డబ్బులతో పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారని అన్నారు. మరెన్నో సామాజిక కార్యక్రమాలలోనూ స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతం వాసికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. అలాగే భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి గ్రామ సర్పంచి, గ్రామ పెద్దలు పుల్లారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.



# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)


జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. కనిగిరి పట్టణ గ్రానైట్ ప్యాక్టరీల ప్రెసిడెంట్ ముచ్చుమర్రి చెంచురెడ్డి, ఫ్యాక్టరీ సభ్యులు, వెలిగండ్లకు చెందిన చెన్న కృష్ణయ్య, లక్ష్మీనారాయణ (టీచర్), భగవాన్ మైన్స్ కంపెనీ వారు, ముండ్లమూరుకు చెందిన కుంచాల పెద నాగరాజు (కార్తికేయ కన్స్ట్రక్షన్స్ సంస్థ, హైదరాబాద్), పామూరుకు చెందిన గుంటుపల్లి దశరథ రామయ్య, గిద్దలూరుకు చెందిన మారడు దిలీప్, వేములపాటి చంటి, ఏ శ్రీనివాసరావు (శ్రీ సహజానంద హై స్కూల్, పెట్లూరు), ఎం హరినాథ్ (శాంతినికేతన్ హై స్కూల్, కొండపి) ఆర్ శ్రీనివాసరావు (సాయిబాబా విద్యాలయం, కొండపి), సీహెచ్ సిద్ధార్థ శిశిర్ (పాపారావు పబ్లిక్ స్కూల్, కె ఉప్పలపాడు), ఎన్ ప్రసన్నకుమార్ (కిడ్స్ హై స్కూల్, కొండపి), కె రాజేష్ (శ్రీ చాణిక్య జూనియర్ కాలేజ్, కొండపి) జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కి అత్యాధునిక సాంకేతికత కూడిన 6 డీజేఐ ఏఆర్ఐ డ్రోన్ కెమెరాలను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్‌లను ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సిఐ ఖాజావలీ, దర్శి సీఐ రామారావు, పామూరు సీఐ బీమా నాయక్, కొండేపి సీఐ సోమశేఖర్, గిద్దలూరు సీఐ కె.సురేష్, ఎస్సైలు మధుసూధనరావు, నాగరాజు, కిషోర్, ప్రేమకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.







# కొర్లకుంట జానకి రఘుని సన్మానించిన ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 13)

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఎన్నికైన పుల్లలచెరువు మండల వైసీపీ నాయకులు కొర్లకుంట జానకీ రఘుని యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సన్మానించారు. ఈ సంధర్భంగా జానకీ రఘు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.పార్టీ నాపై నమ్మకంతో జిల్లా పదవి ఇచ్చి బాధ్యత పెంచినందుకు,పార్టీ కోసం కష్టపడి,మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు పని చేస్తానని ఆయన అన్నారు.మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానన్నారు.అనంతరం ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గా ఎన్నికైన కోర్లకుంట జానకీ రఘుని పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు, బూచేపల్లి వేంకటేశ్వర్లు, ఆరేవుల యర్రగురవయ్య, ఖాశీం వలి, యూసఫ్, బడిపాటి ఆనందరావు, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బోధి ధర్మ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఉగ్ర అభినందనలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 13)

విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో సీనియర్ జూనియర్ లెవల్‌లో కనిగిరికి చెందిన బోధి ధర్మ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన అవార్డు పొందారు. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే గురువారం ఆయన నివాసంలో విద్యార్థులను ప్రత్యేక అభినందించారు.

# మాజీ సిఎం జగన్‌ను కలిసిన సాయి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 12)

తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ని జెవి ఐపిఎస్ ప్రకాశం జిల్లా కార్యదర్శి వాల్మీకి సాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు విషయాలు మాట్లాడారు.

# 18న నెల్లూరు రానున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల ఈ నెల 18న నెల్లూరుకి వస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు నగరంలో జరిగే వివిధ కార్యక్రమాలు లో ఆమె పాల్గొంటారు. అనంతరం సాయంత్రం బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కందుకూరు పర్యటన దృష్ట్యా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీపూజ, ఇతర శాఖల అధికారులతో కలసి కందుకూరు పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలైన టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిపాడ్, దూబగుంట మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్, దూబగుంట గ్రామం, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలను అడ్వాన్స్ సెక్యూరిటీ లయెజాన్ నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని వివరిస్తూ ఉదయం 11:00 -లకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11:45 కు కందుకూరు లోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రిని కలుసుకుంటారు. అనంతరం 11:50 కు అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 12:05కు దూబగుంట శివార్లలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 12:20కు దూబగుంట గ్రామానికి చేరుకుని గ్రామస్తులతొ కలసి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని, దూబగుంట దగ్గర మొక్కలు నాటుతారు. అనంతరం 1:30 నుండి 2:30 వరకు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రజలతొ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 2:45 కు కందుకూరు నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 3:25కు తాడేపల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీ, రవాణా తదితర శాఖల అధికారులందరూ వారికి కేటాయించిన విధులు వారు భాద్యతతొ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించి ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతొ కలసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్‌ను నిర్వహించారు.

# శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

కావలి నియోజకవర్గం, బోగోలు మండలం, సోమేశ్వరపురం కమ్మ పాలెం నందు శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి సమేత పోలేరమ్మ తల్లి నూతన విగ్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బోగోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 13)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15వ తేదీన కందుకూరు పర్యటన ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌తో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ప్రాంతాన్ని,, వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన ప్రాంతం, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగే దూబగుంట ప్రాంతం, పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో జరిగే సభా ప్రాంగణం తదితర పనులను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ లతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.













# ఫిబ్రవరి 16న ప్రకాశం బాలోత్సవం



**38 అకడమిక్ అంశాలు, 17 కల్చరల్ అంశాలు**
**8 స్టేజీల పై సాంస్కృతిక కార్యక్రమాలు**
**100 స్కూళ్ళ నుండి 4 వేల మంది విద్యార్థులు హాజరు**
**పాల్గొనే విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందించేలా**
**మజ్జిగ కేంద్రాలు, మధ్యాహ్నం పూట భోజనం, స్నాక్స్ ఏర్పాటు**
**పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్,**
**గెలుపొందిన వారికి మెమొంటో, సర్టిఫికేట్ అందజేత**
**300 మంది టీచర్లు, 200 మంది వాలంటీర్ సిబ్బందితో ఏర్పాట్లు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

ఫిబ్రవరి 16వ తేదీన ఒంగోలు పీవీఆర్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగే ప్రకాశం బాలోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎల్‌బీజీ భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలోత్సవం అధ్యక్షులు బందారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం పెద్దలు చేస్తున్న ఈ పిల్లల పండుగలో అందరూ కలసి రావాలని కోరారు. గత ఏడాది నుండి ఈ బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం రెండు రోజులు నిర్వహించడానికి కొన్ని ఆటంకాలు ఎదురయ్యాయి. అయినప్పటికీ ఒక్కరోజులో అన్ని కార్యక్రమాలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పిల్లలలో వున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, దేశభక్తి భావాలు పిల్లల్లో నింపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులందరూ విద్యార్థులను ప్రోత్సహించి ఈకార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని కోరారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి యు వి రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల అభివృద్ధి కోరుకునే వారందరూ కలసి ఈ బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బాలోత్సవాల కారణంగా విద్యార్థుల్లో వున్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం జరిగిందన్నారు. విద్యార్థుల ఆలోచన విధానాన్ని మార్చేందుకు చదువుల పట్ల ఇష్టాన్ని పెంచేందుకు ముఖ్యంగా విద్యార్థులు మధ్య ఐక్యతను సాధించేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయి. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు పతాక ఆవిష్కరణతో బాలోత్సవం ప్రారంభం అవుతుంది. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జెడ్పీచైర్ పర్సన్, ఒంగోలు మేయర్ హాజరవుతారన్నారు. బాలోత్సవం ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ రాత్రి 6 గంటలకు నగరంలోని ప్రముఖ నృత్యకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దీనికి నగర ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. బాలోత్సవం వర్కింగ్ ప్రెసిడెంట్ డి వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ బాలోత్సవం నిర్వహణలో 300 మంది టీచర్లు స్వచ్ఛందంగా పిల్లల కోసం పనిచేయడానికి ముందుకు వచ్చారు. వీరితో పాటు ప్రముఖులు తమ వంతు విరాళాలు ఇచ్చి కార్యక్రమాన్ని ప్రోత్సహించారన్నారు. బాలోత్సవం ఉపాధ్యక్షులు సీహెచ్ వినోద్ మాట్లాడుతూ బాలోత్సవం నిర్వహణకు వాలంటీర్స్‌గా పని చేసేందుకు 100 మంది ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఒంగోలు ఇన్స్టాగ్రామ్ సోషల్ మీడియా ప్రముఖులు, రిసెప్షన్ కమిటీగా పని చేసేందుకు 50 మంది వివిధ కళాశాల నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు బాలోత్సవ నిర్వహణలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో బాలోత్సవం వాలంటీర్స్ ఇన్‌ఛార్జి కేఎఫ్ బాబు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి జయప్రకాష్, నాయకులు ప్రవీణ్, వీరాస్వామి, విజయ్ పాల్గొన్నారు.

## ప్రధానిమోదీ విజన్ ఏ1 కృత్రిమ మేధస్సును అందరికీ అందుబాటులోకి తేవడం హర్షణీయం

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)**

కృత్రిమ మేధస్సు ఏ వన్ యొక్క భవిష్యత్తు మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడేలా, అందరికీ అందుబాటులో ఉండేలా భారత ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల చేసిన ప్రకటనను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, ఏ వన్విధానం మానవాళికి మేలు చేసేలా ఉండాలని ప్రధాని మోదీ స్పష్టంగా తెలిపారు. ఈ పరిజ్ఞానం ఆరోగ్యం, విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చని తెలిపారు. ఆమె మరింతగా వివరిస్తూ, కృత్రిమ మేధస్సు అభివృద్ధి వేగంగా జరుగుతోంది. అయితే, ఈ పరిజ్ఞానం మానవ సమూహాల మధ్య అసమానతలను పెంచకుండా, అందరికీ ప్రయోజనకరంగా ఉండేలా మనం కృషి చేయాలి. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో ఏ వన్వనరుల అభివృద్ధికి నిధులు, డేటా, కంప్యూటింగ్ శక్తి వంటి అంశాల్లో మద్దతు అవసరమన్నారు. ఈ విషయంలో ప్రధాని మోదీ విజన్ స్పష్టంగా ఉందని, ఏ వన్ గవర్నెన్స్ అంటే కేవలం ప్రమాదాలను నియంత్రించడం మాత్రమే కాదనీ . అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, అభివృద్ధిని వేగవంతం చేసేలా ప్రపంచదేశాలు కలిసికట్టుగా పని చేయాలని రాజేశ్వరి చెప్పారు. భారత ప్రభుత్వం ఇప్పటికే ఏ వన్ ఆధారిత పలు కార్యక్రమాలను అమలు చేస్తూ, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ రంగాల్లో పౌరులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తుందని ఆమె తెలిపారు. భారతదేశం ఏ వన్రంగంలో నాయకత్వం వహిస్తూ, అంతర్జాతీయ వేదికలపై సుస్థిర పాలన కోసం ప్రధానమంత్రి మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి పేర్కొన్నారు.

## జీవీఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 13)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతనలో నేషనల్ ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశం ఫిబ్రవరి 13న నైటింగేల్ సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. నిర్భయ నాయకురాలు మరియు ప్రతిభావంతురాలైన కవయిత్రి సరోజినీ నాయుడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. మరియు మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఉత్తరప్రదేశ్ కు నాయకత్వం వహించి భారతదేశపు తొలి మహిళా గవర్నర్ గా చరిత్ర సృష్టించింది. వివిధ రంగాల్లో మహిళలు అందించిన సేవలను మరియు దేశ భవిష్యత్తు ను రూపొందించడంలో వారి పాత్రను గుర్తించడానికి ఆమె పుట్టిన రోజును జాతీయ మహిళా దినోత్సవంగా ఎంచుకున్నారు అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## నోటి క్యాన్సర్లుకు నిష్టాతులైన వైద్యులు

**- ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ఏడుకొండలరావు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

నోటి క్యాన్సర్లు, ఇతర లక్షణాలను ముందుగానే గుర్తించడం, వాటికీ అవసరమైన శస్త్ర చికిత్స అందించడంలో నోటి , మాక్సిలోఫేషియల్ శస్త్రచికిత్స కీలక పాత్ర పోషిస్తుందని, ఒంగోలులో జిజిహెచ్ లో నిష్ణాతులైన వైద్యులు అందుబాటులో వున్నారని, ప్రజలు ఈ లక్షణాలు, శస్త్ర చికిత్సల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఏడుకొండల రావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాక్సిలోఫేషియల్ సర్జరీ దినం పురస్కరించుకొని వైద్య కళాశాల, జి జి హెచ్ ఆధ్వర్యంలో ర్యాలీ , అవగాహన సదస్సు నిర్వహించారు. మాక్సిల్లోఫిషల్ అసోసిషియేషన్ ఆఫ్ మాక్సిలోఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ సెక్రటరీ, డెంటల్ డిపార్ట్మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ వెల్స్కోప్ పరికరం ద్వారా ఎర్లీ క్యాన్సర్ ను గుర్తించవచ్చు అని ఈ ఏడాది ప్రొఫషనల్స్ మధ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎరుపు లేదా తెలుపు మచ్చలు , నోటి గడ్డలు వంటి క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించడానికి జి జి హెచ్ లో అన్ని రకాల పరికరాలు ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం సదస్సు యొక్క నిర్దిష్ట థీమ్ - శస్త్రచికిత్సకు మద్దతు ఇవ్వడం, ఆవిష్కరణలపై అవగాహన పెంచడం , వృత్తిలో నైపుణ్యాలను మెరుగుపరచడం అన్నారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేసుకుంటూ జిజిహెచ్ ప్రాంగణంలోని ఓపి వద్ద రోగులకు అవగాహనా కల్పించారు. వైద్య కళాశాల్లో జరిగిన సెమినార్‌లో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఏడుకొండలరావు మెడికల్ విద్యార్థులకు మాక్సిల్లోఫేసియల్ చికిత్స, కారణాలు, అవగహన అనే అంశాలపై వివరించారు. అనాటమీ హెచ్‌వోడీ డాక్టర్ సుధాకర్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. తిరుమలరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హిమ శిల్ప, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ పోతురాజు డెంటల్ హైజినిస్ట్ , సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.




## బంగారు బాల్యానికి తోడ్పాటునిద్దాం

**మండల విద్యాశాఖ అధికారి వెంకారెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఫిబ్రవరి 13)**

జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చిన బంగారు బాల్యానికి తోడ్పాటును ఇవ్వాలని మండల విద్యాశాఖ అధికారి వెంకారెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయపూర్తి ఏ భారతి, స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలో 15 రోజులు పాటు దివ్యాంగుల సంక్షేమం కోసం అవగాహన సదస్సుల నిర్వహణలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు, ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. జిల్లా లోక్ అదాలత్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ డాక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో వెంకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని వారిని చక్కదిద్దాలని కోరారు. అదేవిధంగా పరిసరాల శుభ్రతని పాటించాలని బాల్యవివాహాల వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు వివరించారు. దివ్యాఅంగులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉపకార వేతనాల గురించి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయసేవాధికారాసంస్థ పారలీగల్ వాలంటీర్ పాటిబండ్ల సతీష్ , ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి రాధా, అంగన్వాడి టీచర్ మరియమ్మ, పీహెచ్ఎన్ వీరమ్మ, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి కృష్ణ, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి కృష్ణవేణి, ఆశా వర్కర్లు సుజాత, శ్రీ లక్ష్మి, అంజలీదేవి, భ్రమరాంబ హైమావతి, కాంతకుమారి, మాధవి, పలువురు తల్లులు పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మీనరసింహా డైరీ ఫామ్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఇంటూరి







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 13)**

కందుకూరు పట్టణం కోవూరు రోడ్ యర్రగుంటపాలెం వద్ద నిర్వాహకులు మరిపూడి మహేంద్ర ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీనరసింహా డైరీ పామ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ప్రారంభించే డైరీ ఫామ్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 13)**

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఆంగ్ల రచయిత్రి, స్వాతంత్ర సామ్రాజ్య నేత, సామాజిక కార్యకర్త సరోజినీ నాయుడు జయంతిని నిర్వహించారు. ఈ సభకు ప్రిన్సిపల్ డాక్టర్ డి కళ్యాణి అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు స్వాతంత్ర సమరంలో ఎలా పాల్గొన్నది. ఆమె కవిత్వం ఎలాప్రాచుర్యంలోకి వచ్చిందో వివరించారు. ఆంగ్ల శాఖాధిపతి సుధారాణి మాట్లాడుతూ సరోజినీ నాయుడు విద్యలోడు కవిత్వ రచనలోనూ ఎలా అభివృద్ధి సాధించారో వివరించారు ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ ఎ. వి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సరోజినోనాయుడు ఎలా స్వాతంత్ర పోరాటపటిమను చూపారో వివరించారు. విమెన్ ఎంపోర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ పి. ఇందిరా మాట్లాడుతూ ఆమె పుట్టిన తేదిని ఎందుకు నేషనల్ ఉమెన్స్ డేగా సెలబ్రేట్ చేస్తారొ వివరించారు. బీకాం విద్యార్థిని శ్రీనాగశ్రీజ అనే విద్యార్థిని సరోజినీ నాయుడు గురించిన వివరాలను అందించింది. విద్యార్థిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించింది. ఈ సభకు ఐక్యూఏసీ సంచాలకులు పి.కుసుమ కుమారి, డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, పి యామిని, అమ్మాజీ, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ముఖ్యమంత్రి కందుకూరు పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 13)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15 వ తేది శనివారం స్వచ్చాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని కందుకూరు పట్టణంలో పర్యటించనున్నారు. ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్చాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృష్ట్యా, ఈ నెలలో జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్ , స్వచ్చాంధ్ర కార్పొరేషన్ యం డి అనిల్ కుమార్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీ పూజ, ఇతర అధికారులతో కలసి కందుకూరు పట్టణం లోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం టిడ్కో ఇళ్ల సముదాయం, వాసవీ నగర్, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ప్రజలతొ ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడేందుకు ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక శాసన సభ్యులు, అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వాహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సరైన పోలీస్ బందోబస్తు, బారికేడింగ్, స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 13)

స్థానిక తహసీల్దర్ కార్యాలయాన్ని గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి సందర్శించి, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించి రెవెన్యూ సదస్సులో వచ్చిన 152 అర్జీలలో పరిష్కరించిన 120 దరఖాస్తులకు సంబంధించిన పరిష్కారాలన్నీ ఆడిట్ చేయటం జరిగింది. మిగిలిన 32 దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా తగు సూచనలు ఇవ్వటం జరిగినది, మండలంలోని పచ్చవ బాల గోపాలపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని గురించి మరియు రైతులకు ఇస్తున్నటువంటి నోటీసులు, ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. మ్యుటేషన్ లు సంబంధిత ఫైలు ఆడిట్ చేసి గ్రామ రెవెన్యూ అధికారులకు,సర్వేలకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి పుల్లారావు, డిప్యూటీ తహసీల్దార్ ఎం స్రవంతి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కే వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ కె రమేష్ చంద్ర, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ కే నరసయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి పండుగ సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు

### ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం
### దేవస్థాన పరిసర ప్రాంతాలలో డ్రోన్లతో పటిష్ట నిఘా
### బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 13)

శివరాత్రి పండుగ సందర్భంగా దేవస్థాన పరిసర ప్రాంతాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామని, దానికోసం సీసీ కెమెరాలు, డ్రోన్లను వినియోగించునున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఫిబ్రవరి 13న గురువారం బాపట్ల జిల్లా ఎస్పీ బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఫిబ్రవరి 26న బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లను గురించి స్థానిక అధికారులతో ఆలయ నిర్వాహకులతో విస్తృతంగా చర్చించారు. బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈనెల 26న శివరాత్రి పండుగ సందర్భంగా బాపట్ల జిల్లాలో అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలో అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానముకు దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నదన్నారు. దర్శనానికి విచ్చేసే భక్తులకి ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా రేపల్లె డిఎస్పి సారథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ కి విశాలమైన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయానికి వచ్చే వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. క్యూ లైన్ లో ఉండే మహిళా భక్తులకు ఇబ్బంది రాకుండా ఉండటం కొరకు మహిళా పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. దొంగత నాలు జరగకుండా నివారించేందుకు మఫ్టీలో ఎక్కువ సంఖ్యలో పోలీసులను నియమిస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణం, సంస్కృతిక కార్యక్రమాలు జరిగే ప్రదేశాలలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శివరాత్రి రోజున దేవాలయం చుట్టుపక్కల ప్రాంగణాలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిస్థాయి నిఘా ఉంచేందుకు డ్రోన్ల ను వినియోగి ంచనున్నామన్నారు.పోలీస్ అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ కి అనువైన ప్రదేశాన్ని సిద్ధం చేసుకుని ఆ ప్రదేశాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాలను ఒక క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయించాలన్నారు. దేవాలయంలోకి భక్తులు ప్రవేశించే మార్గం, బయటికి వచ్చే మార్గం వేరువేరుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతాపరమైన చర్యలను తీసుకోవలసిన బాధ్యత ఆలయ, పోలీస్ అధికారులపై ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, జిల్లా ఎస్బీ ఇన్స్‌పెక్టర్ నారాయణ, చుండూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్, అమర్తలురు ఎస్ఐ, ఆలయ అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.





# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

### పొదలకూరు సీఐ శివ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ఎండి హనీఫ్ విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 13)

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రమాదాల సమయంలో తమ ప్రాణాలు కాపాడుకోవాలని సీఐ శివరామకృష్ణారెడ్డి,ఎస్ఐ హనీఫ్ లు కోరారు.జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా గురువారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులకు, పలువురికి హెల్మెట్‌లను పంపిణి చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నుండి రామ్ నగర్ గేట్ సెంటర్, సంగంరోడ్డు కూడలి వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయడం ద్వారా ప్రమాదాల సమయంలో ఖచ్చితంగా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రమాదాల సమయంలో ప్రాణాలు పోతున్నాయని పేర్కొన్నారు. జనవరి 10 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు హెల్మెట్ లను పంపిణి చేశామని తెలిపారు. యువకులు ముఖ్యంగా అతివేగంగా మోటార్ బైకులు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆ సమయంలో హెల్మెట్ ధరిస్తే గాయలతో బయటపడే అవకాశాలు ఉన్నాయని ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు.

**సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోండి....**

నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ఒక్కరూ ఇంటికి కానీ దుకాణాలకు కానీ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పొదలకూరు సీఐ శివరామ కృష్ణారెడ్డి సూచించారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన కూడలిలో ప్రధాన వీధుల్లో దాతల సహాయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిసి కెమెరాల సహాయంతో నేరాలను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థికంగా స్థోమత కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లకు కెమెరాలు బిగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది రసూల్, షరీఫ్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బేరి జంగాలపల్లిలో వేగంగా సీసీ రోడ్ల నిర్మాణం

(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఫిబ్రవరి 13)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం మీజూరు సచివాలయం పరిధిలో ఉన్న బేరిజంగాలపల్లి గ్రామ పంచాయతీలో నందు ఎస్సీ




కాలనీ లో సి సి రోడ్ల నిర్మాణం ఆరు లక్షలకు టీడీపీ స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి నేతృత్వంలో సి.సి రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అధికారులు రోడ్ల నిర్మాణం పనులను తనిఖీ చేసి,రొడ్లు వేగంగా మరియు నాణ్యతగా వెయిస్తున్న టిడిపి స్థానిక నాయకులు సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్ ను ,అధికారులు అభినందించారు.

# నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాలి

### ప్రజలందరికీ ఉపాధి పనులు కల్పించండి

### డ్వామా పిడి జోసఫ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 13)

మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులాల షెడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ఎన్ఆర్ఆజీఎస్ సిబ్బంది చర్యలు చేపట్టాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్ ఆదేశించారు. గురువారం పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఆజీఎస్ మండల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధి హామీ పనులలో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ప్రతి పంచాయతీలో ఫారం పాండ్ లు (నీటి కుంటలు) , ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు వేతనాలు 300 వందలు తగ్గకుండా చెల్లించాలని ఆయన అన్నారు.పుల్లలచెరువు మండలంలో 25 షెడ్లు గోకులాల కింద మంజూరైనట్లు చెప్పారు. మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం అమృత సరోవర్ పథకంలో భాగంగా అన్ని పంచాయతీలలో గ్రామాలకు దగ్గరలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవాలని పీడీ తెలిపారు. మండలంలో ఉపాధి పనులను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల ఈవో పి ఆర్డీ యలక శ్రీనివాస్,ఎన్ఆర్ఆజీఎస్ ఏపీడీ నిర్మల దేవీ,ఈసి లక్ష్మా నాయక్ టెక్నికల్ అసిసెంట్లు, సీఓలు,పీల్డ్ అసిసెంట్లు పాలొన్నారు.

# ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మానం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 13)

బాపట్ల న్యూ బస్ స్టాండ్ నందు 36 వ జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాల సందర్భంగా ప్రమాదారహిత డ్రైవర్లుకు సన్మానం జరిగింది. ఈ సభ కు డిపిటిఓ రవికాంత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ విచ్చేసినారు. ముఖ్య వక్తలు విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్, డిటిఓ. పరంధామరెడ్డి, పోలీస్ సిఐ రాంబాబు పాల్గొనారు. ఈడి.నాగేంద్ర ప్రసాద్ డ్రైవర్స్ కు రోడ్డు భద్రత గురించి, ప్రమాదం జరిగితే కుటుంబాలకు జరిగే నష్టం గురించి, సేఫ్టీ గా ఎలా డ్యూటీ చేయాలో తెలియ జేసినారు. మిగిలిన అతిధులు కూడా రోడ్డు భద్రత గురించి తగిన సూచనలు చేసినారు. ఈ సమావేశం లో బాపట్ల జిల్లాలోని నాలుగు డిపోలలో ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మానం చేయుట జరిగినది డిపో మేనేజర్లు ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్ వైజర్స్ పాల్గొన్నారు. బి ఎస్ ఎస్ రావు డ్రైవర్ జోన్ లో రెండవ స్థానం జిల్లా డిపోలలో ప్రమాద రహిత డ్రైవర్లు అందరిని, ఈడి, ఏడి, విజలెన్స్ , డి పి టి ఓ, డి టి ఓ, పోలీస్ సి ఐ శాలువా, ప్రసంసాపత్రాలు నగదు బహుమతులతో సన్మానించారు. తదుపరి బాపట్ల డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ వేదిక పైన ఉన్న అతిధులు అందరికి మెమేంటోస్ అందజేశారు. కేంద్రయ విద్యాలయ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రధమ ద్వితియా బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ నాయకులు, ట్రాఫిక్, ఆఫీస్ గ్యారేజ్ సిబ్బందితో పాటు డిపో మేనేజర్, ప్రయాణికులు కూడా పాల్గొన్నారు.

